REGD. NO. M. 3152

16—1—53 శుక్రవారం

## క్రొత్త కార్యవర్గ నిర్మాణంలోగానే లోక్‌పార్టీ లీనమౌతుందా?


ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక |
|---|---|---|
| 25 | | 3 |

7 తేదీ మద్రాసుకుపోతున్న న్యాయమూర్తి కైలాసనాథవాంఛూను చూచుటకు నెల్లూరు స్టేషనులో కూడిన జనసమూహం

# కాంగ్రెస్, రంగా, ప్రకాశంగారలు ఏకంగావాలె

## ఇదొక్కటే నేడు తెలుగువారు చేయదగిన నినాదం!

నేడు ఆంధ్రులు చేయవలసిన నినాదం 'ఆంధ్రరాష్ట్రం కావాలె' అనికాదు. అది ఎటూ వస్తున్నది.

ఆంధ్రనాయకులు ఏకంగావాలె, కాంగ్రెసు ప్రకాశం రంగాగారలమధ్య ఐక్యతఏర్పడాల అనే నినాదం ప్రతి ఆంధ్రుడి నోటిగుండా వెలువడాలె. ప్రతిపార్టీ ఆ కృషికి దోహదం చేయాలె! కృషిచేయాలె, సఫలతకు పాటు పడాలె.

నాయకులమధ్య ఐక్యత ఏర్పడినతర్వాత రాష్ట్రంవచ్చివుంటే బాగుండేది. కాని రాష్ట్రమే ముందువచ్చి కూర్చుంటున్నది. అందువల్ల ఇక ఏమాత్రం ఆలస్యంలేకుండా ఈ ఐక్యతాసాధన అందరూ గడంగవలసివున్నది.

కాని వ్యక్తిగతంగా ప్రబలిన ముఠాతత్వాలు వారినవురు కాంగ్రెసునుండి బయటకు పోవుటకు దారితీశాయి. కాని ఆంధ్రలోని కాంగ్రెసు సంస్థను శక్తివిహీనం గావించడమే గాక, రంగా ప్రకాశంగారలనుగూడా దెబ్బతీశాయి. కడకు ప్రజాస్వామ్యవ్యతిరేకులకు పరాజయాన్ని చేకూర్చిపెట్టాయి. కలలోగూడా తలవునరాని కమ్యూనిస్టులకు విజయంపై విజయం కలిగింది, ఏరాష్ట్రంలోలేనివిధంగా వారు అధిక సంఖ్యలో ఎన్నికగుటకు నాయకులమధ్య చీలికలుతప్ప కారణం మరేముంది?

ఎన్నికలఅనంతరం తాముచేసిన పొరపాటును ముగ్గురూ గ్రహించారు. కాని పదవీకాంక్షలు, వ్యక్తిగతదురభిమానాలు మాటపట్టింపులు కొంత

ఆమాత్రం విజ్ఞతను మన నాయకులు ప్రదర్శించలేరా? సింహాసనంతో రాష్ట్రాన్ని తెరాచక కర్తలకు, విశేషాలపట్ల భక్తి విశ్వాసాలుగల వారికి అప్పగిస్తారా? (3 వ పేజీలో)

## ఐక్యతా కృషిపట్ల రాష్ట్ర నాయకులు శ్రద్ధవహించాలె

అధికార రాజకీయాలకు, ముఠాతత్వాలకు అతీతులుగానే సీతారాం స్వామిలాంటి నాయకులు, ప్రకాశంగారిమీద అవిశ్వాస తీర్మానసమయంలోవచ్చ ఆందోళన, ఆవేదన, బాధ, క్రమంలో పాటిపడంతైనా, ఆంధ్రనాయకులను ఏకత్రాటిమీద నడుపుటలో ప్రయత్నించివుంటే ఆంధ్ర, స్వామీజీ కెంతో ఋణ పడివుండేది.

జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇక భవిష్యత్ కర్తవ్యాన్నిగూర్చి ఆలోచించడ మవసరం.

అగ్రనాయకుల ఒత్తిడివల్లనైతేనేమి, శ్రద్ధ వల్లనైతేనేమి, కొంతవరకు సామరస్యకృషి జరుగుతున్నది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన పరిణామాలదృష్ట్యా రంగాగారు ఆ సామరస్య కృషికి దోహదమివ్వడం ప్రశంసింపదగింది.

ఆంధ్రకాంగ్రెసులో ప్రకాశం, రంగాగారలు ప్రధానమైన వ్యక్తులు. దాదాపు ముప్పయిసంవత్సరాలు తమ సేవ త్యాగాలతో ఆ మహాసంస్థకు ఎనలేనిబలం చేకూర్చారు.

పదవు వారిని సన్నిహితం కానివ్వలేదు. ఒక్క రంగాగారుమాత్రం దూరదృష్టితో ఆనాడు రాజాజీ మంత్రివర్గాన్ని బలపరచివుండకపోతే రాష్ట్రంలో ఏలాటిపరిస్థితులు కలిగివుండేవో వూహించనుగూడాలేము.

రాష్ట్రంలో కాంగ్రెసు వ్యతిరేక ప్రజాస్వామ్య వ్యతిరేకశక్తులు ప్రబలడాన్ని తమిళ నాయకులు సహించలేకపోయారు. ఒకప్పుడు బద్ధవిరోధులైన రాజాజీ నాడారులు వార్లు రాష్ట్రశ్రేయస్సు దృష్ట్యా తమపోరాటం దెబ్బతిన కుండా మానుకొనుటకు, కామరాజనాడార్ రాజాజీ నాయకత్వం వహించాలని కోరలేదా? తానే స్వయంగా ఆహ్వానించలేదా? ఆంధ్ర నాయకులవలె వ్యక్తిగత ప్రతిష్టే అధికమని భావించేట్టయితే, ఒకప్పుడు తాను మనిలేడని తోసివేసిన రాజాజీని తిరుగా కామరాజ నాడార్ ఆహ్వానించకుండవుండాలికదా! కాని వారు ఎంతవిజ్ఞతను, రాజకీయ చతురతను ప్రదర్శించి, తమిళనాడును ఏకత్రాటిక్రింద తీసుకురాగలిగారో చూడండి!

విశాలాంధ్ర అంతటా విజయవిహారం చేస్తోంది!






## కురిచేడు గాంధీవిగ్రహ ప్రతిష్ఠ—పామూరు టపాలు అసౌకర్యం — ఒలేటివారిపాళెం, గోనుగుంట పంచాయితీబోర్డు ఎన్నికలు — ఆంధ్రలో మద్యపానం ప్రవేశపెట్టాలని కావలి కల్లుగీత కార్మికులు—

### కురిచేడు గాంధివిగ్రహప్రతిష్ఠ

వర్తకసంఘ యాజమాన్యాన, శ్రీ శెట్టి లక్ష్మయ్యగారి కృషితో, గాంధిజీ విగ్రహ ప్రతిష్ఠ 7 తేది శ్రీ పరమూరు సుబ్రహ్మణ్యంగారిచే గావింపబడింది. గ్రంథి రఘురామగుప్త గారు అధ్యక్షతవహించిరి.

బ్యాండువాయిద్యాలతో విగ్రహాన్ని పుర వీధులలో వూరేగించిరి. గ్రామస్తులు కర్పూర హారతులను అర్పించిరి. వేలకొలది ప్రజలు సభకు హాజరైరి. అధ్యక్షులు గాంధీబోధనలను గూర్చి నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి గుప్త గారు స్వాతంత్ర్య పోరాటాలు, ఆంధ్రరాష్ట్రసమస్యలను గూర్చి, విద్యార్థినాయకుడు వీరాచారి గాంధీతత్వం మార్క్సిజాన్ని గూర్చి వుపన్యసించిరి. విగ్రహం ప్రతిష్ఠించిన ప్రదేశం గాంధీచౌకుగా వ్యవహరించుటకు తీర్మానించిరి

—మా. వి.

### పామూరు టపాలుబస్సు!

కొలబస్సువారు ఒక టయిముంటూ లేనందువల్ల, చుట్టుప్రక్క పోస్టాఫీసుల మెయిల్ క్యారియర్లు చాలాగంటలు తిరుగవలసివచ్చుచున్నది. కావున యీబస్సువారు ఒక టైము నిర్ణయించి, టపాలు యివ్వుండని కోర్చవలెను.

—షేక్ జాగూర్ సాహెబు.

### గోనుగుంట ఎలక్షను

ఒంగోలు తాలూకా గోనుగుంట పంచాయితీబోర్డుకు 7 తేదీ జరిగిన ఎన్నికలలో అధ్యక్ష స్థానానికి కృషీకార్ పార్టీ, గోరంట్ల రామయ్య గారు ఎన్నుకోబడ్డారు. కమ్యూనిస్టు అభ్యర్థి కంటే 200 ఓట్లు అధికంగావచ్చాయి.

—జె వీరాస్వామి

### కావలిలో కల్లుగీత కార్మికుల సమావేశం

నెల్లూరుజిల్లా కల్లుగీత కార్మికుల సమావేశం 7 తేది శ్రీ దొట్లాగారి అధ్యక్షతన జరిగింది. కమ్యూనిస్టు శాసనసభ్యుడు బస్వారెడ్డి శంకరయ్య, పార్లమెంటుసభ్యుడు జానాదాస్ గారలు వుపన్యసించారు.

మద్రాసు ధవిష్యత్తును శ్లెబిసైట్ వద ఆకూ, నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన వెంటనే మద్యపానాన్ని ప్రవేశపెట్టా లని తీర్మానించారు.

—ఓ. వి.

మద్రాసు ఎవరికి? అనే విషయంపై 1 తేది డాక్టర్ సుబ్బరామయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో వివిధ పార్టీలకుచెందిన స్థానిక ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పోవలిస్టు మాధవరావుగారు మద్రాసును ప్రత్యేకరాష్ట్రం చేసినా ఆంధ్రులకు కలిగే లాభమేమీలేదని అందువల్ల నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రనిర్మాణం జరగాలని శాంతించియున్నారు. ప్రజాపార్టీ దొడ్ల రామచంద్రారెడ్డిగారు మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం వాంఛనీయం కాదన్నారు. సుందరరామశాస్త్రిగారు ప్రకాశంగారి వాదాన్ని బలపరుస్తు మాట్లాడారు.

—ఓ. వి.

### ఓలేటివారిపాళెం

3 తేది పంచాయితీబోర్డు ఎలక్షన్ జరిగింది. అనాదిగా గ్రామంలో పార్టీలుండటంవల్ల, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయబడిందిగాని, ప్రశాంతంగానే జరిగిపోయాయి. మోదేపల్లి చూర్రయ్యగారు అధ్యక్షులుగా, ఒలేటి అక్కయ్యగారు వుపాధ్యక్షులుగా, కొల్లెబోయిన నాగయ్య, షేక్ చిన వీరసాహెబు, ఆకిలేటి రంగయ్య, కుప్పాల అంకయ్య, పోతురాజు వెంకయ్య గారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

—ఓ. వి.

### మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 199 of 1952.

అన్నపురెడ్డి చిన్న అంకిరెడ్డి —వాది.

వర్కా చిన్నరంగయ్య —ప్రతివాది.

యీ దావాలోని వాది ప్రతివాదిపైన ప్రాంశరినోటు బాకీ రు 60/- లకు దాగోరి దావా చేసినందున ప్రతివాది 23-1-1953 తేదిన పై కోర్టువారి యెదుట హాజరై తన ఆక్షేపణలున్న తెలుపుకోవలెను.

—ఏ. రామచంద్రారెడ్డి – అడ్వకేట్.

## ఇనాముల సమస్య

### బీరంగుంటకు సంబంధించిన మజరా గ్రామాలైన "కాళంభొట్లకండ్రిగ" "అనంతభొట్లకండ్రిగ" లకు సంబంధించిన వివాదాలు—

కోవూరు తాలూకాలో బీరంగుంట మజరా కాళంబొట్లకండ్రిగ, అనంతబట్లకండ్రిగ అను రెండు కండ్రిగలున్నవి. కాళంబొట్లకండ్రిగకు సంబంధించిన రైతుల దరఖాస్తుమీద సెటిల్‌మెంట్ ఆఫీసరు ఈ కాళంబొట్లకండ్రిగ ఎస్టేట్ అని తీర్మానించినాడు. ఆ యితే యినాందారులు ఎదురువాదం చేయలేదు. సెటిల్‌మెంట్ ఆఫీసరు తీర్మానం ప్రకారము కండ్రిగను గవర్నమెంటు స్వాధీనము చేసుకొన్నది.

అప్పటికి యినాందారులైన కేబాల సుబ్బరామిరెడ్డి, వీరారెడ్డి, లక్ష్మీనర్సారెడ్డి, సుబ్బమ్మ గారలు పేరుకొని హైకోర్టులో రిట్ వేశారు దానిమీద హైకోర్టువారు స్టేఅర్డరిచ్చారు. ట్రిబ్యునల్ ఎదుట అపీలుచేసారు. ఒకటి యింకా పెండింగ్‌లో వున్నది. అనంతబట్లకండ్రిగ మాత్రము ఎస్టేట్ కాదని ట్రిబ్యునల్ తీర్పుయిస్తూ యినాందారులకు స్వాధీనం యిచ్చారు.

ఈ కాళంబొట్లకండ్రిగ, అనంతబొట్లకండ్రిగలలో కలిసి మాగాణిభూములు 140 ఎకరాలు వుంటుంది. వీటిని హరిజనులు ఆక్రమించుకొన్నారు.

పోలీసు 145-వ సెక్షన్ క్రింద యెవరున్నూ ప్రవేశించవద్దని కందుకూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ కోర్టులో కేసు పెట్టినారు.

13-12-52 తేదీ కేసు యినాందారులకు అనుకూలముచేసినారు. భూములు యీ మధ్యకాలములో ప్రభుత్వస్వాధీనములో వుండినవి. తీర్పుయిచ్చినతర్వాత యీ భూములలోవున్న మాగాణిపైర్లు (డి. వి. 24) ఏడెనిమిది ఎకరాలు తప్ప సుమారు 20 ఎకరాలదాక పంట కోసుకపోయినారు. చోరీక్రింద పోలీసు రిపోర్టు చేయుగా 1½ పుట్టి ధాన్యాన్ని మాత్రం పట్టుకొని బీరంగుంట మునసబు స్వాధీనముచేసినారు.

ఈ కండ్రిగలు బీరంగుంట గ్రామానికి సంబంధించిన మజరాలేగాని, ప్రత్యేక గ్రామములుకావు. కాబట్టి చట్టప్రకారము చెల్లేరదనేది ఇనాందారుల వాదము.

ఈ హరిజనులు యిదివరకు రేబాలవారి సాయంతో భూములు సాగుబడిచేసుకొంటూ ఏకొంత సహాయము పొందుతున్నారు. కమ్యూనిస్టులుకొందరున్నూ, అంతర్నాటక నాయకులు కొందరున్నూ, హరిజనులకు లేనిపోని భ్రమలు కల్పించినారు. హరిజనులస్థితి కూడాచాలా శోచనీయంగా యున్నది. నిత్యపస్తులతో చస్తున్నారు. కావున ఇనాందార్లు కూడ గుర్తిస్తారు. గనుక హరిజనులపట్ల కనికరించి ఆభూములను హరిజనులకే కవుల్లకు యిచ్చి పేదలకొరకు దయజూపవలెనని కోరుచున్నాము. హరిజనులకొకమాట! యినాములరద్దుచట్టం ప్రత్యేక గ్రామాలకు అనువర్తిస్తుంకేగాని మజరాగ్రామాలకుగాని, కర్ణకండ్రిగలకుగాని యిప్పటి చట్టము అనువర్తించదు. ప్రత్యేకచట్టం వస్తేగాని లాభములేదు. కావున లేనిపోనిభ్రమలు పెట్టుకొని,వున్నదికాస్త పాడుచేసుకోకుండా రేబాలవారికి అనుకూలముగావుండి భూములను సాగుచేసుకొని లాభపడవలసినదిగా కోరుచున్నాము.

—ఒక విలేకరి.


# యేసుక్రీస్తు రక్షకుడని

## అనేక దేశముల యందలి ప్రజలుకోట్లకొలదిగానమ్ముచున్నారు

ఎందుకో! నీకు తెలియునా?

**యేసుక్రీస్తుకున్న ఐదు ప్రాముఖ్య లక్షణము లేవనగా!**

(1) కన్యకయందు అద్భుతముగా పుట్టెను.
(2) సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను పాపములేనివాడుగా ఉండెను.
(3) అనేకులకు ప్రతిగా విమోచన క్రియధనముగా తన ప్రాణము ఇచ్చెను.
(4) మరణభయముచేత దాస్యమునకులోబడిన మనలను విడిపించుటకు మృతులలోనుండి లేచెను.
(5) తనద్వారాదేవునియొద్దకు వచ్చువారిపక్షమున విజ్ఞాపనముచేయుటకు నిరంతరముజీవించుచున్నాడు

యేసుక్రీస్తుప్రభువు జీవితచరిత్ర ఉత్తరప్రత్యుత్తరరీతి ఉచితముగా చదువుకొనుటకు నీకు ఇప్పుడు గొప్ప తరుణము దొరికియున్నది. చదువుకొనగోరుచున్నావా? అలాగైన క్రింది అడ్రెసుకు వ్రాయుము.

**జీవిత్ ప్రకాశ్ బడి రామాయపట్టణము, నెల్లూరు జిల్లా**

దీని విషయమైన ప్రశ్నలు మీకేమైన యుండినయెడల క్రింది అడ్రెసుకు వ్రాయుము.

The Roses, Kotagiri, Niligiris, Madurai Dist.,

